కొనసాగిన ఎస్‌ఎస్‌ఎ ఉద్యోగుల సమ్మె

ప్రజాశక్తి - భీమవరంరూరల్

సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం తక్షణం పరిష్కరించాలని వీరవాసరం, పెంటపాడు, కాళ్ల మండలాల యుటిఎఫ్ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగుల సమ్మె మంగళవారానికి ఐదో రోజుకు చేరింది. ఈ సమ్మెకు నాయకులు బిబి.రామారావు, మురళీకృష్ణ, పెనుగొండ నాయకులు బి.శ్రీనివాస్ సంఘీభావం తెలిపి మాట్లాడారు. కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయాలన్నారు. నాయకులు షేక్ బావాజీ, సిఆర్‌పి నాగలక్ష్మి, శ్రీనివాస్ మాట్లాడుతూ తక్షణం వారిని రెగ్యులర్ చేయాలని, పెండింగ్ జీతాలు విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష అభియాన్ యూనియన్ నాయకులు పిటి మాస్టర్ రాజేంద్ర, సిఆర్‌పి స్పందన, కాండ్రేగుల శ్రీనివాస్, చినమిల్లి నాగార్జున, జగన్నాథం, విజయమోహన్, ఎం.కృష్ణ పాల్గొన్నారు.

'సమ్మె'ల సమరం..!

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

'తాము అధికారంలోకొస్తే మున్సిపల్ కార్మికులకు న్యాయం చేస్తామన్నారు. అంగన్వాడీలకు తెలంగాణ కంటే రూ.వెయ్యి అదనంగా వేతనం ఇస్తామన్నారు. సమగ్ర శిక్షలో పని చేస్తున్న కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేస్తామన్నారు. విఆర్‌ఒలకు జీతాల పెంపు చేస్తామన్నారు. ఇలా 2019 ఎన్నికల్లో ఉద్యోగులు, కార్మికులకు ఎడపెడా హామీలు గుప్పించిన వైసిపి అధికారంలోకొచ్చి ఐదేళ్లు గడిచిపోతున్నా ఏఒక్కటీ అమలు చేయకపోవడంతో వేలాది మంది ఉద్యోగ, కార్మికులు సమ్మెబాట పట్టి రోడ్డెక్కిన పరిస్థితి ఉంది. ఇప్పటికే అంగన్వాడీ, సమగ్రశిక్ష ఉద్యోగులు, మున్సిపల్ కార్మికులు సమ్మెబాట పట్టగా, విఆర్‌ఒలు సైతం తమ సమస్యలు పరిష్కరించకపోతే సమ్మె సమరం తప్పదంటూ హెచ్చరిస్తున్న పరిస్థితి నెలకొంది.

ఉద్యోగులు, కార్మికులు ప్రభుత్వంపై సమ్మెల సమరానికి దిగారు. 2019 ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయడంతోపాటు తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలంటూ సమ్మెబాట పట్టారు. కలెక్టరేట్ ప్రాంగణాలు ఉద్యోగులు, కార్మికుల నినాదాలతో మార్మోగుతున్నాయి. కనీస వేతనం రూ.26 వేలు అమలు చేయాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుటీ ఇవ్వాలని, ఫేస్ యాప్‌లను రద్దు చేయాలని, అంగన్‌వాడీ కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించాలని, పింఛన్‌తో కూడిన ఉద్యోగ విరమణ బెనిఫిట్స్ ఇవ్వాలని, రాజకీయ వేధింపులు ఆపాలని, మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చాలంటూ అంగన్‌వాడీలు సమ్మెబాట పట్టారు. 15 రోజులుగా ఉధృతంగా సమ్మె సాగుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. రెండు జిల్లాల్లో దాదాపు ఏడు వేల మందికిపైగా అంగన్‌వాడీలు సమ్మెలో ఉన్నారు. దీంతో అంగన్‌వాడీ కేంద్రాలు సరిగా పని చేయడం లేదు. బలవంతంగా సచివాలయ ఉద్యోగులతో తెరిపించినా ఎటువంటి ప్రయోజనమూ లేకుండాపోయింది. 2019 ఎన్నికల్లో తెలంగాణ కంటే రూ.వెయ్యి అదనంగా అంగన్వాడీలకు వేతనం ఇస్తామంటూ జగన్ హామీ ఇచ్చారు. అది అమలుకు నోచుకోలేదు. తెలంగాణలో రూ.13 వేలకుపైగా అంగన్వాడీల వేతనం ఉండగా, ఇక్కడ రూ.11,500 మాత్రమే ఉంది. తాను ఇచ్చిన హామీని కూడా సిఎం మరిచిపోయారంటూ అంగన్వాడీలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

భీమవరంలో ధర్నా చేస్తున్న మున్సిపల్ కార్మికులు

సమ్మెబాట పట్టి తమ హక్కులపై సమరం చేస్తున్నారు. అంగన్‌వాడీల బాటలోనే సమగ్ర శిక్ష ఉద్యోగులు సమ్మెకు దిగారు. గడిచిన ఏడు రోజులుగా సమగ్ర శిక్ష ఉద్యోగులు వివిధ రూపాల్లో కలెక్టరేట్ల వద్ద సమ్మెలో భాగంగా నిరసనలు చేస్తున్నారు. సిఎం జగన్ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పాదయాత్ర సందర్భంగా కాంట్రాక్ట్ అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేస్తామని వాగ్దానం ఇచ్చి మరిచిపోయారు. సమగ్ర శిక్షలో పని చేస్తున్న అన్నిరకాల ఉద్యోగులను విద్యాశాఖలో విలీనం చేసి రెగ్యులర్ చేయాలని, ఉద్యోగులకు పిఆర్‌సి అమలు చేయకుండా, నెలలు తరబడి వేతనాలు విడుదల చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం అన్యాయంగా వ్యవహరిస్తుందని, సమగ్రశిక్ష ఉద్యోగులందరికీ హెచ్‌ఆర్ పాలసీ అమలు చేయాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలనే డిమాండ్లతో సమగ్ర శిక్ష ఉద్యోగులు సమ్మెకు దిగారు. ఏడు రోజులు గడిచినా ప్రభుత్వం స్పందించని పరిస్థితి నెలకొంది. జిల్లాలోని సమగ్ర శిక్ష ఉద్యోగులంతా సమ్మెబాట పట్టడంతో విద్యాశాఖపై తీవ్ర ప్రభావం పడింది.

సమ్మెకు దిగిన మున్సిపల్ కార్మికులు

కరోనాలో అంతా ఇళ్లకు పరిమితమైనప్పుడు కూడా తమ ప్రాణాలను పణంగా పెట్టి విధులు నిర్వహించిన మున్సిపల్ కార్మికులు గురించి ఎంత చెప్పినా తక్కువే. మున్సిపల్ కార్మికులకు నెలకు రూ.లక్ష జీతం ఇచ్చినా తక్కువే అని సిఎం జగన్ అప్పట్లో మాట్లాడారు. ఎన్నికల ముందు మున్సిపల్ కార్మికులకు వైసిపి అనేక

ప్రభుత్వ తీరుతో విసుగెత్తిన కార్మికులు, ఉద్యోగులు
హక్కులు, ప్రభుత్వ హామీల అమలుకు పోరుబాట
సమ్మెలో ఉన్న అంగన్వాడీ, ఎస్‌ఎస్‌ఎ ఉద్యోగులు, మున్సిపల్ కార్మికులు
తమ సమస్యలు పరిష్కరించకపోతే సమ్మె తప్పదంటున్న విఆర్‌ఎలు
వేలాది మంది ఉద్యోగులు, కార్మికులతో నినాదాలతో దద్దరిల్లుతున్న కలెక్టరేట్ ప్రాంగణాలు

హామీలు గుప్పించింది. నాలుగున్నరేళ్లుదాటినా ఒక్క హామీ కూడా అమలు చేయలేదు. మున్సిపల్ కార్మికులను ఆరు నెలల్లో పర్మినెంట్ చేస్తామని, సమాన పనికి సమాన వేతనం ఇస్తామని, ఉద్యోగ విరమణ బెనిఫిట్స్ కల్పిస్తామంటూ ఇచ్చిన ఏఒక్క హామీ అమలు చేయలేదు. సమస్యలపై ఎన్నోసార్లు చర్చలు జరిపినా ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో మున్సిపల్ కార్మికులు మంగళవారం నుంచి సమ్మెబాట పట్టారు. మున్సిపల్ కార్మికులు సమ్మెకు దిగడంతో పట్టణ ప్రజలు ఉలిక్కిపడుతున్నారు. మున్సిపల్ కార్మికులు ఏరోజుకారోజు చెత్త తరలించకపోతే ముఖ్యంగా పట్టణాలు మురికికూపంగా మారిపోనున్నాయి. రెండు జిల్లాల్లో దాదాపు ఐదు వేల మందికిపైగా మున్సిపల్ కార్మికులు సమ్మెలో ఉన్నారు. ప్రభుత్వం ఏవిధంగా స్పందిస్తుందో వేచిచూడాలి. విఆర్‌ఒలు సైతం ఈ నెల 28న ఆందోళనకు పిలుపునిచ్చారు. నాలుగున్నరేళ్లలో రూపాయి జీతం పెంచకపోగా, డిఎ వెనక్కి తీసుకోవడం వంటి అనేక సమస్యలపై ఆందోళన బాట పట్టారు. ప్రభుత్వం స్పందించకపోతే విఆర్‌ఒలు సైతం సమ్మెకు దిగుతామని హెచ్చరించారు. వేలాది మంది ఉద్యోగులు, కార్మికులు తమహక్కుల సాధనకై ప్రభుత్వంపై సమరానికి దిగడం సర్వత్రా చర్చనీయాంశమవుతోంది.

క్రీడలపై మక్కువ పెంచేందుకే 'ఆడుదాం ఆంధ్రా'

ప్రజాశక్తి - భీమవరం రూరల్

ర్యాలీని ప్రారంభిస్తున్న శాసనమండలి ఛైర్మన్ మోషేనురాజు

క్రీడల పట్ల యువతకు మక్కువ పెంచేందుకే రాష్ట్ర ప్రభుత్వం 'ఆడుదాం ఆంధ్రా' కార్యక్రమాన్ని చేపట్టిందని శాసనమండలి ఛైర్మన్ కొయ్యే మోషేనురాజు తెలిపారు. మంగళవారం స్థానిక అల్లూరి సీతారామరాజు విగ్రహం నుంచి అంబేద్కర్ చౌక్ వరకూ ఏర్పాటు చేసిన 'ఆడుదాం ఆంధ్రా' మారథాన్ ర్యాలీని రాష్ట్ర శాసనమండలి ఛైర్మన్ కొయ్యే మోషేన్ రాజ్ జెండా ఊపి ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి, జిల్లా ఎస్‌పి యు.రవిప్రకాష్, జెసి ఎస్.రామ్‌సుందర్ రెడ్డి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొయ్యే మోషేను రాజ్ మాట్లాడారు. ఈ నెల 26 నుంచి 47 రోజులపాటు సచివాలయాల పరిధిలో, మండల, నియోజకవర్గ పరిధిలో, జిల్లా, రాష్ట్రస్థాయిలో ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఇంత పెద్ద ఎత్తున వినూత్న రీతిలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని రూపొందించారన్నారు. ప్రతి విద్యార్థి ఏదో ఒక ప్రతిభ కలిగి ఉంటారని, ప్రతిభను గుర్తించి, ప్రదర్శించి, ప్రోత్సహించే దిశగా అనేక నూతన కార్యక్రమాలకు రాష్ట్ర ప్రభుత్వం నాంది పలికిందని తెలిపారు. కలెక్టర్ ప్రశాంతి మాట్లాడుతూ ప్రజల్లో అవగాహన కల్పించేందుకే ఆడుదాం ఆంధ్రా మారథాన్‌ను చేపట్టినట్లు తెలిపారు. మారథాన్ అంబేద్కర్ చౌక్‌కు చేరుకున్న తరువాత గాలిలోకి బెలూన్ల జిల్లా కలెక్టర్ ఎగరవేశారు. అనంతరం జాతీయ, అంతర్జాతీయ క్రీడల్లో సత్తా చాటిన విజేతలకు మెడల్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్‌పి యు.రవిప్రకాష్, జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.రామ్ సుందర్ రెడ్డి, డిఆర్‌ఒ శివనారాయణరెడ్డి, 'ఆడుదాం ఆంధ్రా' జిల్లా అంబాసిడర్లుగా వ్యవహరిస్తున్న ఇంటర్నేషనల్ అథ్లెటిక్ సత్తి గీతారెడ్డి, నేషనల్ అథ్లెటిక్ స్పోర్ట్స్ పోల్‌వాల్ కోచ్ పి.సత్యనారాయణరాజు, శ్రీవిజ్ఞాన వేదిక కన్వీనర్ శ్రీరంగసాయి, ఆర్‌డిఒ కె.శ్రీనివాసులు రాజు, డిఎస్‌పి బి.శ్రీనాథ్, జిల్లా స్పోర్ట్స్ అధికారి దుర్గారావు పాల్గొన్నారు.

జిల్లా ఖ్యాతిని ఇనుమడింపజేయాలి : కలెక్టర్

భీమవరం రూరల్: ఎందరో జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులకు నెలవైన పశ్చిమగోదావరి జిల్లా ఖ్యాతిని నేటితరం యువత ఇనుమడింపజేయాలని జిల్లా కలెక్టరు పి.ప్రశాంతి పిలుపు నిచ్చారు. స్థానిక లూథరన్ ఉన్నత పాఠశాల మైదానంలో 'ఆడుదాం ఆంధ్రా' క్రీడా పోటీలను మంగళవారం జిల్లా కలెక్టర్ ఘనంగా ప్రారంభించారు. తొలుత జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన ఆమె జాతీయ గీతాలాపన చేశారు. అనంతరం క్రీడాకారులను ప్రోత్సహించేందుకు జిల్లా కలెక్టరు, జిల్లా జాయింటు కలెక్టరు స్వయంగా క్రికెట్ బ్యాటింగ్, బౌలింగ్ చేసి క్రీడలను ప్రాంభించారు. జిల్లాలో క్రీడలకు ప్రాతినిధ్యం వహించే వారి సంఖ్య నానాటికీ పెరుగుతోందని, జిల్లాలో 47 రోజులపాటు జరిగే పోటీల్లో రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకోవాలని ఆకాంక్షించారు. ఈ పోటీలకు నాణ్యత గల కిట్లు అందుబాటులో ఉంచామన్నారు. ఆరోగ్యానికి క్రీడలు ఎంతో ముఖ్య పాత్ర పోషిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో జెసి ఎస్.రామ్ సుందర్ రెడ్డి, ఆర్‌డిఒ కె.శ్రీనివాసులు రాజు, జిల్లా వార్డు, గ్రామ సచివాలయాల అధికారి కెసిహెచ్.అప్పారావు, వివిధ శాఖల అధికారులు, పురపాలక సంఘ కమీషనర్ ఎం.శ్యామల, తహశీల్దార్ వై.రవికుమార్, రాష్ట్ర గౌడ సంక్షేమ కార్పొరేషన్ డైరెక్టరు కామన నాగేశ్వరరావు, వాలంటీర్లు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని మున్సిపల్ కార్మికుల సమ్మె

ప్రజాశక్తి - భీమవరం రూరల్

తాడేపల్లిగూడెంలో ర్యాలీ నిర్వహిస్తున్న మున్సిపల్ కార్మికులు

పాదయాత్రలో మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేస్తానని, కనీస వేతనం అమలు చేస్తామని ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె.రాజా రామ్మోహన్ రాయ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మున్సిపల్ కార్మికులు రాష్ట్రవ్యాప్త సమ్మెలో భాగంగా మున్సిపాల్టీలో మహాత్మా గాంధీ విగ్రహం వద్ద సిఐటియు, ఎఐటియుసి జెఎసి ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా రాయ్ మాట్లాడారు. జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కొద్ది రోజుల్లోనే కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేస్తానని, సిపిఎస్ రద్దు చేస్తానని, కనీస వేతనాలు అమలు చేస్తానని ఇచ్చిన వాగ్దానాలు నేటికీ అమలు కాలేదని విమర్శించారు. సమ్మె చేస్తున్న కార్మికుల పట్ల బెదిరించే పద్ధతి మంచిది కాదన్నారు. కరోనా సమయంలో ప్రాణాలకు తెగించి పనిచేసిన కార్మికుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం వైఖరి సరైంది కాదన్నారు. మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించి సమ్మె విరమింపజేయాలని, లేనిపక్షంలో సమ్మెను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సిఐటియు, ఎఐటియుసి నాయకులు బి.వాసుదేవరావు, బంగారు పెద్దిరాజు మాట్లాడారు. సమ్మెలో సిఐటియు నాయకులు నీలాపు రాజు, బంగారు వరలక్ష్మి, ఎం.అప్పన్న, నిమ్మకాయల ధనలక్ష్మి, బంగారు దుర్గాప్రసాద్, ఎస్‌కె.నాగూర్, ధనాల చినపెద్దిరాజు పాల్గొన్నారు.

తణుకురూరల్ : మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించే వరకూ సమ్మె ఆగదని సిఐటియు జిల్లా కార్యదర్శి పి.ప్రతాప్ అన్నారు. స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద మున్సిపల్ కార్మికులు సమస్యలు పరిష్కరించాలని సమ్మె చేపట్టారు. మున్సిపల్ యూనియన్ గౌరవాధ్యక్షులు కామన మునిస్వామి మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలన్నారు. పర్మినెంట్ చేసేంతవరకూ పోరాటం చేస్తామన్నారు. కార్యక్రమంలో సిఐటియు అధ్యక్షులు అర్జి కృష్ణబాబు, కార్యదర్శి ఎన్.ఆదినారాయణ బాబు, మందులయ్య, కె.అయ్యప్ప, సుధాకర్, జ్యోతిబాబు, రమేష్, అనంతలక్ష్మి, సుమ, మంగ, శ్రీను పాల్గొన్నారు.

తాడేపల్లిగూడెం : మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలని మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కర్రి నాగేశ్వరరావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పట్టణంలో మున్సిపల్ కార్మికులు సమ్మె నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కర్రి నాగేశ్వరరావు మాట్లాడారు. అనంతరం మున్సిపల్ కార్మికులు పనిముట్లతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఎస్.సతీష్. తెనాలి రాజు, ఎర్రంశెట్టి రాజు, నీలాపు ధనరాజు, అల్లం పూర్ణిమ, అల్లం శ్యామ్ పాల్గొన్నారు.

ఆకివీడు : హామీ ఇచ్చి నాలుగేళ్లయినా మున్సిపల్ కార్మికులను పట్టించుకోలేదని సిఐటియు నాయకులు తవిటి నాయుడు విమర్శించారు. ఈ మేరకు స్థానిక నగర పంచాయతీ కమిషనర్ కృష్ణమోహన్‌కు కార్మికులు సమ్మె నోటీసు అందజేశారు. అనంతరం కార్మికులు పాత బస్టాండ్ సెంటర్లోని అంబేద్కర్ విగ్రహం వద్ద సమ్మె చేపట్టారు. కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్షులు పి.అప్పారావు, అల్లాడి లక్ష్మీనారాయణమూర్తి, ఈశ్వరరావు, బంగారు మరియమ్మ, ఎస్.శ్రీను, రమేష్‌బాబు పాల్గొన్నారు.

పకడ్బందీగా సిఎం పర్యటన ఏర్పాట్లు : కలెక్టర్

ప్రజాశక్తి - భీమవరం రూరల్

ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్ ప్రశాంతి, జెసి

ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పర్యటన ఏర్పాట్లను చిన్న పొరపాటుకు కూడా ఆస్కారం లేని విధంగా పకడ్బందీగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి ఆదేశించారు. ఈ నెల 29వ తేదీ శుక్రవారం ముఖ్యమంత్రి భీమవరం పర్యటన నేపథ్యంలో మంగళవారం స్థానిక బైపాస్ రోడ్డులోని గ్రంధి వెంకటేశ్వరరావు ప్రభుత్వ జూనియర్ కాలేజీ వెనుక లేఅఔట్‌లో సభావేదిక, పార్కింగ్ ప్లేస్, లూథరన్ హైస్కూల్ హెలిప్యాడ్‌ను జిల్లా ఎస్‌పి యు.రవిప్రకాష్, జిల్లా జాయింటు కలెక్టరు ఎస్.రామ్ సుందర్ రెడ్డితో కలిసి జిల్లా కలెక్టరు పి.ప్రశాంతి పరిశీలించారు. సభాస్థలి, ముఖ్యమంత్రి బస్ కాన్వాయ్, మంత్రులు, శాసనసభ్యుల వాహనాలు పార్కింగ్ తదితర వాటిని క్షుణంగా పరిశీలించి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం సంబంధిత జిల్లా అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి విద్యాదీవెన కార్యక్రమాన్ని భీమవరం నుంచి విద్యార్థులకు ఏటా ఇచ్చే ప్రభుత్వ సాయాన్ని కంప్యూటర్ ద్వారా బటన్ నొక్కి ప్రారంభిం చనున్నారని తెలిపారు. సుమారు 25 వేలకుపైగా ప్రజలు ముఖ్యమంత్రి కార్యక్రమానికి హాజరయ్యే అవకాశం ఉందని, సుమారు 700 బస్సులు పార్కింగ్ చేసేందుకు పార్కింగ్ ప్రదేశాన్ని సిద్ధం చేయాలని పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్ అధికారిని ఆదేశించారు. కార్యక్రమంలో ఆర్‌డిఒ కె.శ్రీనివాసు లురాజు, ఇపిడిసిఎల్ ఇఇ ఫీర్ అహ్మద్ ఖాన్, జిల్లా ఆర్‌అండ్‌బి శాఖ అధికారి బి.లోకేశ్వరరావు, జిల్లా గృహ నిర్మాణ శాఖ అధికారి ఆర్‌సి ఆనందకుమార్ పాల్గొన్నారు.

కంచాలతో మోత మోగించారు..

15వ రోజు కొనసాగిన అంగన్‌వాడీల సమ్మె - మద్దతు పలికిన యుటిఎఫ్ నేతలు, ఆశాలు

ఉండిలో అంగన్‌వాడీల సమ్మెకు మద్దతు తెలుపుతున్న యుటిఎఫ్ నేతలు

ప్రజాశక్తి - వీరవాసరం

హామీలు అమలు చేయాలని కోరుతూ అంగన్‌వాడీలు చేపట్టిన సమ్మె మంగళవారానికి 15వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా కంచాలతో శబ్దం చేసి నిరసన తెలిపారు. అనంతరం తహశీల్దార్ కార్యాయలం వరకూ ర్యాలీ వెళ్లి వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ మండల అధ్యక్షురాలు నాగరత్నం, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.

ఆచంట: ఆచంట కచేరీ సెంటర్లో అంగన్‌వాడీలు చేపట్టిన సమ్మె కొనసాగింది. ఈ సందర్భంగా అంగన్‌వాడీలు కంచాల మోగిస్తూ నిరసన తెలిపారు. సమ్మెకు సిపిఎం మాజీ మండల కార్యదర్శి తలుపూరి బుల్లబ్బాయి సంఘీభావం తెలిపి మాట్లాడారు. కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి వద్దిపర్తి అంజిబాబు, అంగన్‌వాడీలు మైలే విజయలక్ష్మి, గుత్తుల శ్రీదేవి, మహేశ్వరి, కమల, సత్యవతి పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కార్మికుల సమ్మె విచ్ఛిన్నకర చర్యలను రాష్ట్ర ప్రభుత్వం వీడనాడాలని యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ సభ్యులు జయప్రద అన్నారు. ఆచంట కచేరీ సెంటర్లో అంగన్‌వాడీల సమ్మెకు యుటిఎఫ్ నాయకులు సంఘీభావం తెలిపారు. సమ్మెకు యుటిఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు మార్కండేయులు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎకెవి.రామభద్రం, జిల్లా కార్యదర్శి కాంతికుమార్, ఎం.శ్రీనుబాబు, యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యులు కేతా వెంకటేశ్వరరావు, మండల ప్రధాన కార్యదర్శి కాశీ విశ్వనాథం, శ్రీనివాస్ మద్దతు తెలిపారు.

ఆచంట(పెనుమంట్ర) : అంగన్‌వాడీల సమ్మె 15వ రోజుకు చేరింది. సిఐటియు మండల కార్యదర్శి కోడే శ్రీనివాస ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగే సమ్మెకు మాజీ మంత్రి పితాని సత్యనారాయణ మద్దతు తెలిపి మాట్లాడారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి కూసంపూడి సుబ్బరాజు, అంగన్‌వాడీ సెక్టార్ లెటర్స్ సాయి మహాలక్ష్మి, మౌనిక, సరస్వతి, టిడిపి, జనసేన నాయకులు పాల్గొన్నారు.

ఉండి : రాష్ట్రంలో అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం కాదని రాజ్యాంగాన్ని అమలు చేయాలని యుటిఎఫ్ రాష్ట్ర కోశాధికారి బి.గోపీమూర్తి అన్నారు. తహశీల్దార్ కార్యాలయం వద్ద చేపట్టిన అంగన్‌వాడీల సమ్మెకు ఆయన సంఘీభావం తెలిపి మాట్లాడారు. ఎంఎల్‌సి షేక్ సాబ్జీ ఆశయ సాధనకు యుటిఎఫ్ కట్టుబడి ఉందన్నారు. అనంతరం అంగన్‌వాడీలు కంచాలు గరిటెలతో శబ్దం చేస్తూ వినూత్న రీతిలో నిరసన తెలిపారు. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు విజయరామరాజు, ఉపాధ్యాయులు పి.డేవిడ్‌రాజు, సిఐటియు మండల అధ్యక్షులు డి.శ్రీనివాస్ పాల్గొన్నారు.

మొగల్తూరు : అంగన్‌వాడీల న్యాయ పోరాటానికి తాము అండగా ఉంటామని యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రామభద్రం అన్నారు. సిఐటియు ఆధ్వర్యంలో అంగన్‌వాడీలు చేపట్టిన దీక్ష కొనసాగింది. కార్యక్రమంలో జిల్లా నాయకులు క్రాంతి కుమార్, పి.కృష్ణకుమారి, మండల నాయకులు చింతపల్లి కృష్ణమోహన్, సిహెచ్.శ్రీనివాస్, బ్రహ్మయ్య, ధర్మారావు, జానీ పాల్గొన్నారు. అలాగే అంగన్వాడీల దీక్షా శిబిరాన్ని ఐద్వా జిల్లా కార్యదర్శి పొగాకు పూర్ణ సందర్శించి సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో నాయకురాలు ఐలూరి సవిత, సిపిఎం నాయకులు కొత్త విజయకుమార్ పాల్గొన్నారు.

పెంటపాడు : అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని ఆశా వర్కర్లు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆశా వర్కర్లు శిబిరాన్ని సందర్శించి మద్దతు తెలిపారు. అనంతరం తహశీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆవా వర్కర్స్ యూనియన్ నాయకురాలు వై.జయంతి, ఎం.సీత, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు సిరపరపు రంగారావు, సిపిఎం మండల కార్యదర్శి చిర్ల పుల్లారెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎ.ఆదిలక్ష్మి, బి.మనీ, పి.ఉష, వి.నాగమణి, వై.పార్వతి, పెనగంటి దుర్గ పాల్గొన్నారు.

పెనుగొండ : అంగన్‌వాడీల సమ్మెకు ఆశా వర్కర్లు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకురాలు కె.తులసి మాట్లాడారు. ఆశా వర్కర్లు లక్ష్మీదుర్గ, లక్ష్మీకుమారి తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎస్.వెంకటేశ్వరరావు, మాదాసు నాగేశ్వరరావు, ఎన్.ఆదినారాయణ, ఆర్.వెంకటేష్ పాల్గొన్నారు.

భీమవరం రూరల్ : పట్టణంలో అంగన్‌వాడీలు చేపట్టిన సమ్మెకు టిడిపి జిల్లా అధ్యక్షురాలు తోట సీతారామలక్ష్మి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా తోట సీతారామలక్ష్మి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి వేండ్ర శ్రీనివాస్ సమ్మెకు సంఘీభావం తెలిపి మాట్లాడారు. కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఇందుకూరి సుబ్రహ్మణ్యరాజు, గూడూరి సుబ్బారావు, టిడిపి మాజీ కౌన్సిలర్లు పాల్గొన్నారు. జిల్లాలోని అన్ని అంగన్‌వాడీ శిబిరాలను యుటిఎఫ్ నేతలు సందర్శించి సమ్మెకు యుటిఎఫ్ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ రాష్ట్ర కోశాధికారి బి.గోపీమూర్తి మాట్లాడారు. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పిఎస్.విజయరామరాజు, ఎకెవి.రామభద్రం, జిల్లా గౌరవాధ్యక్షులు ఎం.మార్కండేయులు, జిల్లా కోశాధికారి సిహెచ్.పట్టాభి రామయ్య పాల్గొన్నారు.

పోడూరు : అంగన్‌వాడీలు చేపట్టిన సమ్మె 15వ రోజుకు చేరింది. ఈ మేరకు తహశీల్దార్ కార్యాలయం ఎదుట

గణపవరంలో..

కంచాలతో శబ్దం చేస్తూ నిరసన తెలిపారు. సమ్మెకు ఆశా వర్కర్లు మద్దతు తెలిపారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా కౌన్సిల్ సభ్యులు పిల్లి.ప్రసాద్, ప్రాజెక్ట్ లీడర్ పీతల రాజమణి, జె.ఉమాదేవి, రాయుడు కుమారి, బూరాబత్తుల వెంకట్రావు పాల్గొన్నారు. అంగన్‌వాడీలు, ఆశాల సమస్యలు పరిష్కరించాలని ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు డి.జ్యోతి డిమాండ్ చేశారు. ముందుగా అంగన్‌వాడీ శిబిరం నుంచి ప్రదర్శనగా వెళ్లి తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి డిటి రాజేష్‌కు వినతిపత్రం సమర్పించి మాట్లాడారు. మండల కార్యదర్శి పిల్లి సాయిలక్ష్మి మాట్లాడారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు పల్లె శ్రీదేవి, ప్రాజెక్ట్ నాయకులు పి.రాజామణి, సెక్టర్ నాయకులు ఆర్.కుమారి, జె.ఉమాదేవి, సిఐటియు నాయకులు పాల్గొన్నారు.

తాడేపల్లిగూడెం : సమస్యల పరిష్కారం కోరుతూ కంచాలు, గిన్నెలతో అంగన్‌వాడీలు నిరసన తెలిపారు. తహశీల్దార్ కార్యాలయం వద్ద చేపట్టిన సమ్మె 15వ రోజు కొనసాగింది. సమ్మెకు యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి పి.శివప్రసాద్ సంఘీభావం తెలిపి మాట్లాడారు. అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షురాలు స్వరూపరాణి మాట్లాడారు. అనంతరం కంచాలతో శబ్దాలు చేసి నిరసన తెలిపారు. సమ్మెకు సిఐటియు నాయకులు వై.వెంకన్న, ఆశా కార్యకర్తలు సంఘీభావం తెలిపారు.

తణుకు రూరల్ : అంగన్‌వాడీల చిన్నపాటి సమస్యలు పరిష్కారం చేయనప్పుడు జగన్మోహన్ రెడ్డికి అధికారం ఎందుకని సిఐటియు జిల్లా కార్యదర్శి పివి.ప్రతాప్ విమర్శించారు. కోర్టు వద్ద చేపట్టిన సమ్మె కొనసాగింది. ఈ సందర్భంగా ప్రతాప్ మాట్లాడారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు బళ్ల చిన వీరభద్రం, నర్సింహారావు, సిఐటియు నాయకులు గార రంగారావు, సామాజిక న్యాయ పోరాట సమితి మాజీ అధ్యక్షులు పి.మురళీ కృష్ణ, ఆంధ్ర మాల్యాద్రి, వసంతకుమారి, జి.కనకదుర్గ, ప్రమీల, మణి మాలతి, మధుషీల, జ్యోతి, రాజకుమారి పాల్గొన్నారు.

పాలకొల్లు : పట్టణంలో అంగన్‌వాడీలు చేపట్టిన సమ్మె కొనసాగింది. ఈ మేరకు తహశీల్దార్ కార్యాలయం వద్ద కంచాలతో శబ్దం చేస్తూ నిరసన తెలిపారు. శిబిరానికి యుటిఎఫ్ పట్టణ అధ్యక్షులు వై.ప్రభాకర్‌శాస్త్రి ఆధ్వర్యంలో మద్దతు తెలిపారు. అలాగే అంబేద్కర్ సాహితీ వేదిక అధ్యక్షులు కెసిహెచ్ పెద్దిరాజు బృందం వచ్చి అంగన్‌వాడీల న్యాయమైన డిమాండ్లకు మద్దతు తెలిపారు.

మొగల్తూరు : అంగన్‌వాడీల ఆకలి కేకలను రహదారులపైకి తీసుకొచ్చిన ఘనత వైసిపి ప్రభుత్వానికే దక్కుతుందని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు తెలగంశెట్టి సత్యనారాయణ అన్నారు. ఈ మేరకు రహదారిపై మోకాళ్లపై నిల్చుని కంచాలతో శబ్దం చేస్తూ నిరసన తెలిపారు. కార్యక్రమంలో అంగన్‌వాడీలు పెద్దింట్లు, సారమ్మ, సీత, రేఖ శాంభవి, నాగలక్ష్మి పాల్గొన్నారు.

ఆకివీడు : ముఖ్యమంత్రి ఇకనైనా అంగన్‌వాడీలను చర్చకు పిలవాలని, లేని పక్షంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని సిఐటియు పట్టణ కార్యదర్శి కె.నాయుడు హెచ్చరించారు. శిబిరం వద్ద అంగన్‌వాడీలు కంచాల మోగించి నిరసన తెలిపారు. ఈ దీక్షలకు యుటిఎఫ్ సంఘీభావం తెలిపింది. ఈ సందర్భంగా యుటిఎఫ్ రాష్ట్ర కోశాధికారి బి.గోపీమూర్తి మాట్లాడారు. సమ్మెకు మద్దతు ఉంటుందన్నారు. జిల్లా కార్యదర్శి విజయరామరాజు, మండల కార్యదర్శి అద్దేపల్లి రాంబాబు పాల్గొన్నారు. అలాగే సమ్మెకు ఆశాలు సంఘీభావం తెలిపారు. తహశీల్దార్ విజయలక్ష్మికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో తోట పద్మ, వైకుంఠ రామలక్ష్మి, నారం నాగలక్ష్మి, కొట్టు యామినీదేవి, గోడు రమ్య, యమున, కౌతు భవాని, కత్తుల భవాని పాల్గొన్నారు.

కాళ్ల : రాష్ట్ర ప్రభుత్వం చర్చలు జరపలేని పక్షంలో అంగన్‌వాడీలకు మద్దతుగా ప్రత్యక్ష ఆందోళనకు యుటిఎఫ్ పిలుపునిస్తోందని రాష్ట్ర కోశాధికారి బి.గోపీమూర్తి హెచ్చరించారు. కాళ్లలో అంగన్‌వాడీల సమ్మెకు యుటిఎఫ్ సంఘీభావం తెలిపింది. ఈ సందర్భంగా షేక్ సాబ్జీకి నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పిఎస్.విజయరామరాజు, కార్యదర్శి ప్రసాద్, మండల అధ్యక్షులు బిఆర్‌ఎంకె.స్వామి, ప్రధాన కార్యదర్శి ఎం.శంకర్రావు, సిఐటియు మండల అధ్యక్షులు గొర్ల రామకృష్ణ పాల్గొన్నారు.

గణపవరం : సమస్యలు పరిష్కరించాలని అంగన్‌వాడీలు కంచాలు శబ్దం చేస్తూ నిరసన తెలిపారు. సమ్మెకు యుటిఎఫ్ రాష్ట్ర కోశాధికారి గోపీమూర్తి, జిల్లా అధ్యక్షులు విజయరామరాజు, మండల అధ్యక్ష కార్యదర్శులు జె.నాని, జి.భవానీప్రసాద్ సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కాటుక ఝాన్సీలక్ష్మి, నాయకులు బి.రామకోటి, బండారు మహాలక్ష్మి, ధనలక్ష్మి, కళ్యాణి, జయలక్ష్మి పాల్గొన్నారు.

యలమంచిలి : సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అంగన్‌వాడీలు చేపట్టిన సమ్మెకు రోజురోజుకూ పలు సంఘాల మద్దతు లభిస్తోంది. ఈ నేపథ్యంలో ఖాళీ కంచాలను వాయిస్తూ వినూత్నంగా నిరసన తెలిపారు. ఈ సమ్మెకు ఐద్వా, యుటిఎఫ్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు జయప్రభ, రామభద్రం, మార్కండేయులు, క్రాంతి కుమార్, శైలజ, జార్జి, సిపిఎం మండల కార్యదర్శి కానేటి బాలరాజు సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ నాయకులు రజిని, పద్మశ్రీ, దేవి పాల్గొన్నారు.

అత్తిలి : అంగన్‌వాడీల సమ్మె కొనసాగింది. సమ్మెకు యుటిఎఫ్ రాష్ట్ర కోశాధికారి గోపీమూర్తి, జిల్లా అధ్యక్షులు విజయరామరాజు, జిల్లా కార్యదర్శి రామకృష్ణప్రసాద్, మండల అధ్యక్షులు స్వామి, ప్రధాన కార్యదర్శి అప్పలరాజు, యుటిఎఫ్ మండల కేడర్ సంఘీభావం తెలిపారు.

నరసాపురం టౌన్ : అంగన్‌వాడీల సమ్మె 15వ రోజుకు చేరింది. అంబేద్కర్ సెంటర్లో చేపట్టిన సమ్మెకు యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎకెవి.రామభద్రం, జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి బొమ్మిడి నాయకర్, సిఐటియు జిల్లా కార్యదర్శి ముచ్చర్ల త్రిమూర్తులు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కవురు పెద్దిరాజు సంఘీభావం తెలిపి మాట్లాడారు. కార్యక్రమంలో సిఐటియు పట్టణ కార్యదర్శి పొన్నాడ రాము, యుటిఎఫ్ నాయకులు పి.కృష్ణకుమారి, పి.క్రాంతి, రాజేశ్వరి, ఎం.మార్కండేయులు, ఎన్‌వి. సత్యనారాయణ పాల్గొన్నారు. అలాగే మల్లవరంలంక అంగన్‌వాడీ కేంద్రం వద్ద కౌలురైతుల సంఘం ఆధ్వర్యంలో సమ్మెకు మద్దతుగా స్థానికులు ఆందోళన చేశారు. ఈ సందర్భంగా కౌలురైతుల సంఘం జిల్లా కార్యదర్శి ఎం.రామాంజనేయులు మాట్లాడారు. కార్యక్రమంలో దిడ్ల బేబి, కె.భవాని, కె.సత్యభామ, కె.సుజాత, డి.శౌదామణి పాల్గొన్నారు.

చిరస్మరణీయులు షేక్ సాబ్జీ

ప్రజాశక్తి - అత్తిలి

షేక్ సాబ్జీ చిరస్మరణీయులని యుటిఎఫ్ రాష్ట్ర కోశాధికారి గోపీమూర్తి అన్నారు. స్థానిక మేడబడిలో ఉభయగోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎంఎల్‌సి షేక్ సాబ్జీ సంస్మరణ సభ మంగళవారం నిర్వహించారు. ఈ సభలో గోపీమూర్తి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు విజయరామరాజు, అప్పలరాజు, ఈశ్వర్, రాజేశ్వరరావు, అంగన్‌వాడీ టీచర్ లక్ష్మి, జిల్లా కార్యదర్శి రామకృష్ణప్రసాద్, మండల అధ్యక్షులు స్వామి పాల్గొన్నారు.

పకడ్బందీగా ఎపిపిఎస్‌సి డిపార్ట్‌మెంట్ పరీక్షలు

ప్రజాశక్తి - భీమవరం రూరల్

ఎపిపిఎస్‌సి డిపార్ట్‌మెంట్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని అసిస్టెంట్ సెక్రటరీ సిహెచ్.సాయిప్రకాష్ అధికారులకు సూచించారు. స్థానిక కలెక్టరేట్ కార్యాలయంలోని డిఆర్‌ఒ ఛాంబర్‌లో ఎపిపిఎస్‌సి డిపార్ట్‌మెంట్ పరీక్షల నిర్వహణపై పోలీస్, విద్యుత్, వైద్యశాఖ, పరీక్షా కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్లు, లైజన్ అధికారులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సాయిప్రకాష్ మాట్లాడుతూ పరీక్ష కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు కల్పించి, వైద్య శిబిరాలు కూడా ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

28న కలెక్టరేట్ వద్ద ధర్నా

ప్రజాశక్తి - ఆచంట

ఈ నెల 28వ తేదీన కలెక్టరేట్ కార్యాలయం వద్ద జరిగే ధర్నాలో భవన నిర్మాణ కార్మికులు విధిగా పాల్గొని విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు దాసిరెడ్డి కోటేశ్వరరావు పిలుపునిచ్చారు. మంగళవారం ఆయన స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ సొమ్మును తిరిగి చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్మికులకు చెందాల్సిన సొమ్మును సిఎం జగన పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్‌కు తరలించడం సిగ్గు చేటన్నారు. ఆ సొమ్మును కార్మికుల సంక్షేమానికి ఖర్చు పెట్టాలని డిమాండ్ చేశారు.

సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న సర్పంచ్ అన్నవరం

సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం

మండలంలోని తాడేపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ఎస్‌సి కాలనీ సొసైటీ గోడౌన్ నుంచి రామాలయం వరకు సీసీ రోడ్డు నిర్మాణ పనులను సర్పంచి పోతుల అన్నవరం మంగళవారం ప్రారంభించారు. నరసాపురం ఎంపీ నిధులు రూ.10 లక్షలు, గ్రామ పంచాయతీ నిధులు రూ.12 లక్షలతో ఈ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచి అత్తింటి సోమశేఖరరావు, వార్డు సభ్యులు, ఎంపిటిసి సభ్యులు, పంచాయతీ సిబ్బంది ఉన్నారు.

'ప్రజల అభ్యున్నతే సిపిఐ లక్ష్యం'

ప్రజాశక్తి - ఉండి

కార్మికులు, కర్షకులు, శ్రామికులు, రైతుల అభ్యున్నతి కోసమే సిపిఐ పని చేస్తుందని సిపిఐ ఉండి ఏరియా కార్యదర్శి కలిశెట్టి వెంకట్రావు అన్నారు. ఉండి మెయిన్ సెంటర్‌లోని సిపిఐ కార్యాలయం వద్ద నిర్వహించిన సిపిఐ 99వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో ఆయన మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులను, కర్షకులను, రైతులను, శ్రామికులను తీవ్ర ఇబ్బందులు పెడుతుందన్నారు. బాధితుల పక్షాన సిపిఐ ఉద్యమిస్తుందని హెచ్చరించారు. అనంతరం సిపిఐ నాయకులు సనపల శ్రీనివాస్ సిపిఐ పతాకాన్ని ఎగరవేశారు.

నరసాపురం టౌన్ : మండలంలోని సరిపల్లిలో సిపిఐ నాయకులు, న్యాయవాది నెక్కంటి క్రాంతికుమార్ జెండా ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ గ్రామ నాయకులు దిడ్ల శేఖర్, నాగేశ్వరరావు, సిర్రా రవి పాల్గొన్నారు.

రంగా ఆశయసాధనకు కృషి చేయాలి

ప్రజాశక్తి - ఆచంట (పెనుమంట్ర)

వంగవీటి మోహనరంగా 35వ వర్ధంతి సందర్భంగా పెనుమంట్ర బస్టాండ్‌లో ఆయన విగ్రహానికి మాజీ మంత్రి, టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యుడు పితాని సత్యనారాయణ పూలమాలవేసి నివాళులర్పించారు.

తాడేపల్లిగూడెం : తణుకు రోడ్డులో వంగవీటి రంగా విగ్రహం వద్ద వర్ధంతి సభ నిర్వహించారు. మాజీ ఎంఎల్ఎ ఈలి నాని, నవోదయ ఫ్రెండ్స్ అధ్యక్షులు ఎగిన నాగబాబు, మాజీ వైస్ ఛైర్మన్లు మారిశెట్టి సుబ్బారావు, కిలాడి ప్రసాద్, తాటికాయల వీరన్న, దాట్ల జగన్నాథరాజు, రంగా యూత్ మెరుగు రాజ్‌గోపాల్ నివాళులర్పించారు.

పాలకొల్లు : స్థానిక మారుతి సెంటర్‌లో రంగా విగ్రహానికి ఎంఎల్ఎ నిమ్మల రామానాయుడు, వైసిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి గుడాల గోపీ, మాజీ మంత్రి చేగొండి హరరామ జోగయ్య, అంగర రామ్మోహన్ పూలమాల వేసి నివాళులర్పించారు.

విఆర్ఎల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి - ఆచంట (పెనుమంట్ర)

విఆర్ఎ సమస్యల పరిష్కారానికి ఈ నెల 28వ తేదీన కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం, జనవరి ఐదో తేదీన విజయవాడ అలంకార్ సెంటర్ వద్ద మహాధర్నాకు సంబంధించి అనుమతి మంజూరు కోసం సిఐటియు ఆధ్వర్యంలో తహశీల్దార్ దండు అశోక్‌వర్మకు మంగళవారం వినతిపత్రం అందించారు. సిఐటియు మండల కార్యదర్శి కోడి శ్రీనివాసప్రసాద్ మాట్లాడుతూ గ్రామ రెవెన్యూ సహాయకుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాగేశ్వరరావు, గంటా శ్రీను, తాతారావు పాల్గొన్నారు.

కాళ్ల : మండలంలోని కాళ్ల, సీసలి, దొడ్డనపూడి, ఏలూరుపాడు గ్రామాల్లో వంగవీటి మోహన రంగా వర్ధంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

చెరగని ముద్ర జనగణమన జాతీయగీతం

భీమవరం రూరల్ :ఏ తరానికైనా చెరగని ముద్ర జనగణమన జాతీయ గీతమని రీడర్స్ ఫోరమ్ అధ్యక్షులు అరసవల్లి సుబ్రహ్మణ్యం, లయన్స్ జోన్ ఛైర్మన్ నందమూరి రాజేష్ అన్నారు. స్థానిక సంస్కార్ స్కూల్ ఆవరణలో మంగళవారం జిల్లా సర్వోదయ మండలి ఆధ్వర్యంలో విద్యార్థులతో జాతీయ జెండాలతో జనగణమన గీతాన్ని ముక్తకంఠంతో ఆలపించి దేశభక్తిని చాటారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి, ఎస్‌కె.చాన్‌బాషా, భట్టిప్రోలు శ్రీనివాసరావు, స్కూల్ ప్రిన్సిపల్ ఎ.సత్యవతి, వి.కుమారి పాల్గొన్నారు.

ఇవిఎం, వివిప్యాట్‌పై అవగాహన

తణుకు రూరల్ :ఓటర్లకు ఇవిఎం, వివిప్యాట్‌పై ఉన్న సందేహాలను నివృతి చేసుకునేలా స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో ప్రతిరోజు ఉదయం పది గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు అవగాహన సదస్సులు నిర్వహించనున్నట్లు తహశీల్దార్ పిఎన్‌డి.ప్రసాద్ తెలిపారు. ఇవిఎం, వివిప్యాట్‌పై ప్రజలకు అవగాహన కల్పించే భాగంలో కోనాల, ముద్దాపురం గ్రామాల్లో పోలింగ్ స్టేషన్ల వద్ద ఓటర్లకు మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు.

భూహక్కు చట్టం రద్దు చేయాలి

ప్రజాశక్తి - పాలకొల్లు

రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన భూహక్కు చట్టాన్ని రద్దు చేయాలని పాలకొల్లు న్యాయవాదుల సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఎంఎల్ఎ నిమ్మల రామానాయుడుకు ఆయన క్యాంపు కార్యాలయంలో మంగళవారం వినతిపత్రం అంతదించారు. దీనిపై స్పందించిన ఎంఎల్ఎ మాట్లాడుతూ ఈ సమస్యను టిడిపి, జనసేన అధిష్టానం దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు.

న్యాయవాదుల నిరసనకు టిడిపి మద్దతు

భీమవరం రూరల్ : శ్రీరాంపురంలో భీమవరం న్యాయవాదుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిరాహారదీక్షకు టిడిపి జిల్లా అధ్యక్షురాలు తోట సీతారామలక్ష్మి మంగళవారం సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజా వ్యతిరేక చట్టాలను రూపొందించి న్యాయవ్యవస్థను నిర్వీర్యం చేయటానికి సిఎం జగన్ కుట్ర పన్నుతున్నారన్నారు. నిరాహార దీక్షలో పాల్గొన్న న్యాయవాదులు ఎంవిఆర్.రమణరావు, పాకా రమేష్, నీలాతి రమేష్‌లను, బార్ అసోసియేషన్ కమిటీ సభ్యులను అభినందించారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజల పక్షం
పత్రిక పంపిణీలో ఇబ్బందులున్నవారు
ఈక్రింది నెంబర్లను సంప్రదించండి
ఏలూరు జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం
సెల్: 94900 99190
పశ్చిమగోదావరి జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం
సెల్: 83339 88814

అమరవీరుడు నాగయ్యవర్మ స్ఫూర్తితో ఉద్యమాలు

వర్ధంతి సభలో సిపిఎం జిల్లా కార్యదర్శి బి.బలరాం


జోహార్లు అర్పిస్తున్న బి.బలరాం, మైలా రామ్మూర్తివర్మ

ప్రజాశక్తి - భీమవరం రూరల్

అమర వీరుడు నాగయ్య వర్మ, ఇతర అమరవీరుల స్ఫూర్తితో జిల్లాలో సిపిఎం ఉద్యమాలు నిర్వహిస్తోందని సిపిఎం జిల్లా కార్యదర్శి బి.బలరాం అన్నారు. భూ పోరాట యోధుడు, అమర వీరుడు, సిపిఎం నాయకుడు, వ్యవసాయ కార్మికోద్యమ నేత మైలా నాగయ్యవర్మ 53వ వర్ధంతి స్థానిక సుందరయ్య భవనంలో సిపిఎం నాయకులు, కార్యకర్తలు, కుటుంబ సభ్యుల సమక్షంలో మంగళవారం నిర్వహించారు. నాగయ్యవర్మ చిత్రపటానికి ఆయన కుమారుడు రిటైర్డ్ జడ్జి మైలా రామ్మూర్తివర్మ, సిపిఎం జిల్లా కార్యదర్శి బి.బలరాం పూలమాల వేసి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా బి.బలరాం మాట్లాడుతూ మైలా నాగయ్యవర్మ తోకతిప్ప గ్రామంలో ఒక సామాన్యమైన కుటుంబంలో జన్మించి చిన్న నాటి నుంచే దేశభక్తి భావాలను, సామాన్య పీడిత ప్రజల, పేదల పట్ల అనురాగాన్ని పెంచుకున్నారన్నారు. పేదల సమస్యల పరిష్కారం కావాలని, పీడిత ప్రజలకు దోపిడీ నుంచి విముక్తి కావాలని, పేద ప్రజలకు, అట్టడుగు వర్గాలకు భూమి దక్కాలని పోరాడిన యోధుడు మైలా నాగయ్యవర్మ అని కొనియాడారు. ఆయన ఆశయానికి, నమ్ముకున్న సిద్ధాంతానికి అంకితమైన తన ఉద్యోగాన్ని సైతం వదులుకుని, కుటుంబ సభ్యుల సహకారంతో పీడిత ప్రజల ఉద్యమానికి అంకితమయ్యారన్నారు. తోకతిప్ప, కొత్తపుసలమర్రు, గంజాయి సొసైటీ, గరవర్ల దిబ్బ, దొంగపిండి, నాగిడిపాలెం కలవపూడి ప్రాంతాల్లో ఉన్న వేలాది ఎకరాల బంజరు, అటవీ భూములు పెత్తందారులు, భూస్వాముల అనుభవిస్తుంటే అవి భూస్వాముల సొత్తుకాదు పేదలకు దక్కితే వారి కుటుంబాల్లో వెలుగు నింపవచ్చని భూ పోరాటానికి సిపిఎం, వ్యవసాయ కార్మిక సంఘం నాంది పలికాయన్నారు. ఈ భూ పోరాట ఉద్యమానికి నాగయ్యవర్మ ఎంతో ధైర్యసాహసాలతో, త్యాగంతో స్వయంగా నాయకత్వం వహించారన్నారు. ఈ పోరాటం ఫలితంగా వందలాది పేద కుటుంబాలకు భూమి దక్కిందన్నారు. కలవపూడి పెత్తందారు, భూ స్వాములు భూ పోరాటాన్ని సహించలేక కుట్రపూరితంగా చర్చలకని పిలిచి దారి కాచి దొంగ దెబ్బతీసి చంపించారన్నారు. పేదలందరినీ ఐక్యం చేసి నాగయ్యవర్మ ఆశయాలతో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేయడానికి సిద్ధంగా ఉన్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జెఎన్‌వి.గోపాలన్, వి.వాసుదేవరావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జక్కంశెట్టి సత్యనారాయణ, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి షేక్‌వలి, కార్యకర్తలు బొక్కా సత్యనారాయణ, త్రిమూర్తులు, ఒడుగు వెంకటేశ్వరరావు, వరలక్ష్మి, అప్పన్న పాల్గొన్నారు.

30, 31 తేదీల్లో బాలోత్సవాన్ని విజయవంతం చేయాలి

కమిటీ అధ్యక్షుడు ఇందుకూరి ప్రసాదరాజు

మాట్లాడుతున్న ఇందుకూరి ప్రసాదరాజు

ప్రజాశక్తి - భీమవరం రూరల్

ఈ నెల 30, 31 తేదీల్లో నిర్వహించే బాలోత్సవాన్ని విజయవంతం చేయాలని భీమవరం బాలోత్సవం కమిటీ అధ్యక్షుడు ఇందుకూరి ప్రసాదరాజు పిలుపునిచ్చారు. స్థానిక శ్రీరాంపురంలోని కస్తూరి బా గాంధీ భవనం(వసుధ ఫౌండేషన్ కార్యాలయం)లో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అకాడమిక్, కల్చరల్, మీడియా, బహుమతులు, స్కూల్స్, పలు కమిటీల కన్వీనర్లు సమీక్షించారు. ఈ సందర్భంగా ప్రసాదరాజు మాట్లాడుతూ ఈ నెల 30, 31 తేదీల్లో జరిగే బాలోత్సవాన్ని విజయవంతం చేయాలని కోరారు. పిల్లల్లో సృజనాత్మకత వెలికి తీసేందుకు ఈ బాలోత్సవం ఉపయోగపడుతుందన్నారు. రిటైర్డ్ ఎంప్లాయిస్ స్వచ్ఛంద సంస్థలు యువజన సంఘాల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. భీమవరం చుట్టుపక్కల ఆరు మండలాల్లో పాఠశాలల విద్యార్థులు ఈ ఉత్సవాల్లో పాల్గొంటారన్నారు. ప్రధాన కార్యదర్శి సిహెచ్. పట్టాభిరామయ్య మాట్లాడుతూ, తెలుగులో మాట్లాడడం, దేశభక్తి, అభ్యుదయ గీతాలాపన, విచిత్రవేషధారణ, ఏకపాత్రాభినయం, ఫ్యాన్సీ డ్రెస్ కేటగిరి-1, శాస్త్రీయ నృత్యం, అభ్యుదయ దేశభక్తి జానపద నృత్యాలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో భీమవరం బాలోత్సవం అసోసియేట్ అధ్యక్షుడు జి.జేమ్స్, కోశాధికారి పి.సీతారామరాజు, కల్చరల్ విభాగం కన్వీనర్ చైతన్యప్రసాద్, స్కూల్స్ కమిటీ కన్వీనర్ చింతపల్లి ప్రసాదరావు, మీడియా కమిటీ కన్వీనర్లు పి.రవిరాజు, వి.రాధాకృష్ణ, బహుమతుల కమిటీ కన్వీనర్ మల్లుల శ్రీనివాస్, అసోసియేట్ కార్యదర్శి జి.ధనుష్, ఎం.రాజేంద్రబాబు, కె.గోపాలశర్మ, అలుగు జాన్సన్, కె.అశోక్, నరసింహరాజు, వేణుగోపాల్ పాల్గొన్నారు.

కల్లు గీత కార్మికుల సంక్షేమానికి హామీ ఇవ్వాలి

మారియ్య వర్ధంతి సభలో సంఘం జిల్లా అధ్యక్షులు మునిస్వామి

మారియ్య స్థూపం వద్ద నివాళి అర్పిస్తున్న కల్లుగీత కార్మికులు

ప్రజాశక్తి - వీరవాసరం

కల్లు గీత వృత్తి పట్ల ప్రభుత్వ వైఖరి చెప్పాలని కల్లు గీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కామన మునిస్వామి డిమాండ్ చేశారు. మండలంలోని బుదారా యుడు చెరువు వద్ద గీత కార్మిక సంఘం ఉద్యమ నాయకు లు, సిపిఎం నాయకుడు జుత్తిగ మారియ్య 17వ వర్ధంతి కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మునిస్వామి మాట్లాడుతూ రాష్ట్రంలో గీత కార్మిక వృత్తిని రక్షించుకోవడానికి ఎస్ఆర్ దాట్ల అనుసరుడిగా మారియ్య అనేక పోరాటాలు చేశారన్నారు. జైలు జీవితాన్ని అనుభవించి గీత వృత్తికి, గీత కార్మికుల జీవన విధానం మెరుగు పరచడానికి కృషి చేసిన ఉద్యమ నిర్మాత మారియ్య అని కొనియాడారు. జిల్లా ప్రధాన కార్యదర్శి జుత్తిగ నరసింహమూర్తి మాట్లాడుతూ గీత కార్మికులు అనేక పోరాటాల ద్వారా జిఒలు సాధించుకున్నారన్నారు. వాటిని అమలు చేయించుకోవడానికి కార్మికులు మళ్లీ ఉద్యమ బాట పట్టాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. గీత కార్మికుల రక్షణకు, సంక్షేమానికి ప్రభుత్వం హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కల్లు గీత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కడలి పాండు, పాల అంజయ్య, కిలాడి సత్యనారాయణ, కడలి వేరంశెట్టి వీరన్న శెట్టి, బుర్ర అలమ మహారాజు, వేల బండి నారాయణమూర్తి, తాలూరి రాము, వీరవల్లి రాఘవులు, పాల శ్రీనివాస్, బొబ్బన్నపల్లి సూర్యచంద్రరావు పాల్గొన్నారు.

ఆదుకోండి.. న్యాయం చేయండి

వేండ్ర ఒకటో వార్డు వాసుల ఆవేదన
ఆక్రమణలు తొలగించాలని
హైకోర్టు ఆదేశాలపై రోడ్డెక్కి నిరసన
బాధితులకు అండగా వైసిపి, టిడిపి, సిపిఎం


ఫిర్యాదుదారుని దిష్టి బొమ్మ దహనం చేస్తున్న బాధితులు

ప్రజాశక్తి - పాలకోడేరు

"నాలుగు తరాల నుంచి ఈ భూమిని నమ్ముకుని తినోతినకో పైసా పైసా కూడబెట్టి ఇల్లు నిర్మించుకుని ఇక్కడే నివాసం ఉంటున్నాం. ఒక వ్యక్తి ఆర్థిక స్వలోభం కోసం మమ్మల్నందరినీ రోడ్డుకు ఈడ్చారు. పిల్ల బిడ్డలతో తమంత ఎక్కడికి పోతాం. మమ్మల్ని ఆదుకుని న్యాయం చేయాలి' అని వేండ్ర ఒకటో వార్డు వాసులు ఆవేదన వ్యక్తం చేశారు. వేండ్ర అగ్రహారం వంతెనకు చేర్చి వేండ్ర గ్రామానికి చెందిన ఒకటో వార్డు ఉంది. దీనికి చేర్చి సర్వే నెంబర్ 137/1లో 4.63 సెంట్ల గ్రామకంఠం ప్రభుత్వ భూమి ఉంది. స్థానికంగా ఉన్న శంభుడు చెరువు చుట్టూ 45 కుటుంబాలు గృహాలు నిర్మించుకుని 150 ఏళ్ల నుంచి నివసిస్తున్నారు. పంచాయతీకి ఆస్తి పన్ను కూడా చెల్లిస్తున్నారు. ఈ క్రమంలో ఇదే గ్రామానికి చెందిన కడలి దుర్గారావు ఈ గృహాలన్ని ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి నిర్మించారని, తొలగించి ప్రభుత్వ స్థలాన్ని కాపాడాలని ఈ ఏడాది మే నెలలో హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయడంతో ఇళ్ల తొలగింపునకు అనుకూలంగా తీర్పు వెలువడింది. అప్పట్లో హైకోర్టు ఉత్తర్వుల అమల్లో అధికారులు జాప్యం చేశారు. సదరు పిటీషనర్ జిల్లా కలెక్టర్, పంచాయతీ కార్యదర్శిపై ఈ నెల 8న కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలు చేయడంతో సంబంధిత అధికారులకు హైకోర్టు నుంచి నోటీసులు జారీ అయ్యాయి. దీంతో ఈ నెల 26వ తేదీన ఆక్రమణలను తొలగిస్తున్నామని, తక్షణమే ఖాళీ చేయాలని 23న ఇన్‌ఛార్జి పంచాయతీ కార్యదర్శి ఎ.పోలయ్య 45 కుటుంబాలకు నోటీసులు జారీ చేశారు. ఈ నేపథ్యంలో తొలగింపును అడ్డుకునేందుకు బాధిత కుటుంబాలతో పాటు గ్రామస్తులు రోడ్డుపై బైఠాయించారు. రహదారిపై ధర్నా, ఆందోళన నిర్వహించారు. హైకోర్టులో పిటిషన్ వేసిన కడలి దుర్గారావుకు వ్యతిరేకంగా నినాదాలు చేయడంతో పాటు అతని దిష్టి బొమ్మను ఊరేగించి పంచాయతీ కార్యాలయం వద్ద దహనం చేశారు. ఉండి ఎంఎల్ఎ మంతెన రామరాజు, పాలకోడేరు ఎంపిపి భూపతిరాజు సత్యనారాయణరాజు (చంటి రాజు), సిపిఎం మండల కార్యదర్శి శేషాపు ఆశ్రయ బాధిత కుటుంబాలకు అండగా నిలిచారు. తహశీల్దార్ షేక్ హుస్సేన్, ఇన్‌ఛార్జి ఎంపిడిఒ ఎం.నాగేంద్రకుమార్, ఎస్ఐ నాళం శ్రీనివాసరావుతో బాధితుల తరపున చర్చలు జరిపారు. పూర్వం నుంచి ఉన్న ఇళ్లను కూల్చివేస్తే బాధితులు రోడ్డున పడతారని, ప్రత్యామ్నయం చూపే వరకు ఆక్రమణల తొలగింపు నిలిపి వేయాలని కోరారు. ప్రజాప్రతినిధులు, బాధితుల అభ్యర్థన మేరకు వచ్చే నెల పదో తేదీ వరకు ఆక్రమణల తొలగింపును వాయిదా వేస్తున్నట్లు అధికారులు ప్రకటించి వెనుదిరగడంతో ఉద్రిక్తత సద్దుమణిగింది.

న్యాయ పోరాటం చేస్తాం : ఎంఎల్ఎ మంతెన రామరాజు

బాధిత కుటుంబాలకు చట్టాలపై సరైన అవగాహన లేకపోవడం, మరో పక్క అధికారుల తప్పిదం వల్ల ఈ పరిస్థితి తలెత్తిందని ఎంఎల్ఎ మంతెన రామరాజు తెలిపారు. ఒక వ్యక్తి తన వ్యక్తిగత స్వార్థం కోసం 45 కుటుంబాలను రోడ్డున పడవేసే పరిస్థితికి తీసుకొచ్చారన్నారు. బాధితుల తరపున న్యాయపోరాటం చేసి శాశ్వత పరిష్కారం చూపడానికి కృషి చేస్తానని తెలిపారు.

అధైర్యపడొద్దు.. అండగా ఉంటాం : ఎంపిపి చంటి రాజు

ఎవరై అధైర్యపడొద్దని, అండగా ఉంటామని ఎంపిపి భూపతిరాజు సత్యనారాయణ రాజు (చంటిరాజు) భరోసా కల్పించారు. బాధిత కుటుంబాలను ఆయన పరామర్శించి సంఘీభావం తెలిపి అండగా నిలిచారు. ఎన్నో ఏళ్ల నుంచి ఇక్కడే నివసిస్తున్న అందరికీ న్యాయం చేసే విధంగా తన వంతు కృషి చేస్తానన్నారు. డిసిసిబి ఛైర్మన్, నియోజకవర్గ ఇన్‌ఛార్జి పివిఎల్.నరసింహరాజు దృష్టికి సమస్యను తీసుకెళ్లామని చెప్పారు.

చర్యలు మానుకోవాలి : సిపిఎం మండల కార్యదర్శి ఆశ్రయ

ఎన్నో ఏళ్ల నుంచి నివాసం ఉంటున్న నిరుపేదల గృహాలను తొలగిస్తామని అధికారులు చేపట్టిన చర్యలు మానుకోవాలని సిపిఎం మండల కార్యదర్శి శేషాపు ఆశ్రయ డిమాండ్ చేశారు. బాధిత కుటుంబాలను పరామర్శించిన ఆయన ఆందోళనలో పాల్గొని మాట్లాడారు. బాధిత కుటుంబాలకు న్యాయం జరిగే వరకూ పోరాడుతామన్నారు.

'ఆడుదాం ఆంధ్రా' పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి - తణుకు

గ్రామీణ ప్రాంత క్రీడాకారుల ఉజ్వల భవిష్యత్తు కోసమే సిఎం జగన్ ఆడుదాం ఆంధ్రా కార్యక్రమం ప్రవేశపెట్టారని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి కారు మూరి వెంకట నాగేశ్వరరావు అన్నారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆడుదాం ఆంధ్రా క్రీడాపోటీలను ఆయన ప్రారంభించారు. అనంతరం మారథాన్ 2కె రన్‌ను జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌సి వంకా రవీంద్రనాథ్, వైసిపి నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

నరసాపురం టౌన్ : పట్టణ స్థాయి క్రీడా పోటీలు వైఎన్ కళాశాల, నరసాపురం గ్రామీణ స్థాయి క్రీడా పోటీలు స్వర్ణాంధ్ర ఇంజినీరింగ్ కళాశాల ఆవరణలో ఆర్‌డిఒ అచ్యుత అంబరీష్, ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు ప్రారంభించారు.

మొగల్తూరు : మొగల్తూరులోని పెనుమత్స రంగరాజు జెడ్‌పి ఉన్నత పాఠశాలలో క్రీడా పోటీలను ప్రభుత్వ చీఫ్ విప్ ప్రసాదరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ పోటీల్లో గెలుపొందినవారికి వివిధ స్థాయిల్లో బహుమతులు అందించేందుకు ప్రభుత్వం రూ: 12 కోట్లు ఖర్చు చేస్తుందన్నారు. ఆడుదాం ఆంధ్రా క్రీడల మండల ఇన్‌ఛార్జి టి.సుజాత మాట్లాడుతూ మండలంలోని ఏడు క్రీడా మైదానాలను సిద్ధం చేశామన్నారు.

ఉండి : ప్రతిభావంతమైన క్రీడాకారులను వెలికి తీయడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని రూపొందించిందని డిసిసిబి ఛైర్మన్, వైసిపి ఉండి నియోజకవర్గ ఇన్‌ఛార్జి పివిఎల్.నరసింహరాజు అన్నారు. ఉండి మెయిన్ సెంటర్ నుంచి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వరకు మంగళవారం మారథాన్ నిర్వహించారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో ఆటల పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా పివిఎల్ మాట్లాడారు.

గణపవరం : క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని ఎంఎల్ఎ పుప్పాల శ్రీనివాసరావు (వాసుబాబు) అన్నారు. ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలు స్థానిక డిగ్రీ కాలేజీ జెడ్‌పి ఉన్నత పాఠశాలలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడారు. తొలుత స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్ నుంచి డిగ్రీ కాలేజీ వరకు ర్యాలీ నిర్వహించారు.

వీరవాసరం : ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలను వీరవాసరంలో భీమవరం ఎఎంసి ఛైర్మన్ కోటిపల్లి బాబు మంగళవారం ప్రారంభించారు. క్రీడాకారులకు కిట్లు అందించి జెండా ఊపి క్రీడలను ప్రారంభించారు. మండంలో అన్ని సచివాలయాల పరిధిలో వాలీబాల్ పోటీలు నిర్వహించారు.

ఆచంట (పెనుమంట్ర) : వ్యక్తిత్వ వికాసానికి క్రీడలు ఎంతో దోహదపడతాయని ఎంపిడిఒ పి.పద్మజ అన్నారు. మండలంలోని పొలమూరు, పెనుమంట్ర, మాముడూరు, మార్టేరు ఎస్‌విజిహెచ్, బసంతిదేవి బాలికల హైస్కూల్, ఆలమూరు, జుత్తిగ పాఠశాలల్లో క్రీడా పోటీలు ప్రారంభమయ్యాయి. పొలమూరులో క్రీడా పోటీలను సర్పంచి కాకర రాజేశ్వరరావు ప్రారంభించారు.

ఆచంట : ఆచంట గ్రామంలో సర్పంచి కోట సరోజినీ వెంకటేశ్వరరావు పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ నరసింహప్రసాద్ మాటాడారు. మండలంలోని ఆచంట కొడమంచిలి, కరుగోరు మిల్లి, భీమలాపురం, కోడేరు, వల్లూరు, పెనుమంచిలి, ఆచంట వేమవరం పలు గ్రామాల్లో ఆయా సర్పంచులు క్రీడా పోటీలను ప్రారంభించారు.

పోడూరు : మండలంలోని పోడూరు జెడ్‌పి హైస్కూలులో పోటీలను ఎంపిపి సబ్బితి సుమంగళితో కలిసి జెడ్‌పిటిసి సభ్యులు గుంటూరి పెద్దిరాజు ప్రారంభించారు. తొలుత మండల పరిషత్ కార్యాలయం నుంచి క్రీడాకారులతో కలిసి ర్యాలీ నిర్వహించారు.

పెనుగొండ : మండలంలోని దేవ, ములపర్రు, కోటాలపర్రు తామరాడ గ్రామాల్లో పోటీలు ప్రారంభించారు.

తాడేపల్లిగూడెం : పట్టణంలోని జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రాంగణంలో ఆటల పోటీలను వైసిపి యువనేత కొట్టు విశాల్ ప్రారంభించారు. తొలుత పట్టణంలో ర్యాలీ నిర్వహించారు.

ఆకివీడు : ఆకివీడు క్రీడా ప్రాంగణంలో డిసిసిబి ఛైర్మన్, వైసిపి ఉండి నియోజకవర్గ ఇన్‌ఛార్జి పివిఎల్.నరసింహరాజు బ్యాడ్మింటన్ ఆడి పోటీలను ప్రారంభించారు. సిద్ధాపురంలో ఎంపిపి కటారి రాజ్యలక్ష్మి, ఎంఎడిఒ వాణి ప్రారంభించారు. తొలుత ర్యాలీ నిర్వహించారు.

పాలకొల్లు రూరల్ : మండలంలోని దిగమర్రు, లంకలకోడేరు, శివదేవుని చిక్కాల, పూలపల్లిలో ఉన్నత పాఠశాలల్లో క్రీడా పోటీలను వైసిపి పాలకొల్లు నియోజకవర్గ ఇన్‌ఛార్జి గుడాల గోపీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో యడ్ల తాతాజీ, ఎంపిపి చిట్టూరి కనకలక్ష్మి, జెడ్‌పిటిసి సభ్యులు నడపన గోవిందరాజులనాయుడు పాల్గొన్నారు.

MUNICIPAL CORPORATION, ELURU
e-PROCUREMENT TENDER NOTICE No: 269-280/General/2023-24, Dated. 27-12-2023
The Commissioner, Municipal Corporation, Eluru invites tenders from interested, eligible bidders for **"Balance works 12 No's of Community Hall at various places in Municipal Corporation, Eluru"** Total No. of works is **12** with an amount of Rs. **81.50** Lakhs.
Tender schedules are available on e-procurement market place from 27-12-2023. Last date of receipt of tenders is 03-01-2024. Further details can be seen at e-procurement market place at **www.apeprocurement.gov.in** or contact Commissioner, Municipal Corporation, Eluru, Eluru District (Phone/ Fax: 08812-245990).
Sd/- **COMMISSIONER**
MUNICIPAL CORPORATION, ELURU

పంట రుణాల నిర్ధారణకు కృషి చేయాలి

ప్రజాశక్తి - భీమవరం రూరల్

జిల్లాలో సాగు చేసే పంట రుణాల నిర్ధారణ, కొత్త పంటల ప్రోత్సాహనికి సంబంధిత అధికారులు కృషి చేయాలని కలెక్టర్ పి.ప్రశాంతి తెలిపారు. జిల్లా కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు ఆధ్వర్యంలో వివిధ పంటలకు స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ నిర్ధారణపై జిల్లాస్థాయి టెక్నికల్ కమిటీ సమావేశం కమిటీ ఛైర్మన్, కలెక్టర్ పి.ప్రశాంతి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పలు అంశాలపై మాట్లాడారు. ఈ సమావేశంలో డిసిసిబి చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ బి.శ్రీదేవి, లోన్స్, అడ్వాన్సెస్ మేనేజర్ ఎం.రమ్య, నరసాపురం ఆర్‌డిఒ అచ్యుత్ అంబరీష్, నాబార్డ్ డిడి టి.అనిల్ కాంత్, జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ నాగేంద్రప్రసాద్, జిల్లా ఉద్యానవన శాఖాధికారి ఎ.దుర్గేష్, జిల్లా వ్యవసాయ శాఖాధికారి వెంకటేశ్వరరావు, జిల్లా పశుసంవర్ధక శాఖాధికారి మురళీకృష్ణ పాల్గొన్నారు.


దుస్తులు అందిస్తున్న వెంకటగోపాలకృష్ణంరాజు

పేదలకు దుస్తుల పంపిణీ

ప్రజాశక్తి - కాళ్ల

మండలంలోని కాళ్లకూరులో పేదలకు దుస్తులు పంపిణీ చేశారు. కాళ్లకూరులో ఆర్‌సిఎం ప్రార్థనా మందిరంలో మంగళవారం నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ ఉండి నియోజకవర్గ ఇన్‌ఛార్జి వేగేశ్న వెంకటగోపాలకృష్ణంరాజు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అనంతరం పేదలకు దుస్తులు పంపిణీ చేశారు.

ఉండి :సమాజంలో ప్రతిఒక్కరూ ఇతరుల పట్ల క్షమాగుణం కలిగి ఉండాలని డిసిసిబి ఛైర్మన్, వైసిపి ఉండి నియోజకవర్గ ఇన్‌ఛార్జి పివిఎల్.నరసింహరాజు అన్నారు. క్రిస్మస్‌ను పురస్కరించుకుని ఉండి నక్కరాజుగుంట, పెద్దపేట చర్చిల్లో మంగళవారం నిర్వహించిన వేడుకల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. బాలబాలికలు క్రీస్తు జనన నాటకాలను, క్రైస్తవ భక్తి గీతాలను తిలకించారు.

'టిడిపి , జనసేన మధ్య ఎలాంటి ఒప్పందమూ జరగలేదు'

ప్రజాశక్తి - పాలకొల్లు

జనసేన నేతలు భయపడుతున్నట్లు టిడిపి, జనసేన మధ్య ఎటువంటి అంగీకారం జరగలేదని కాపుసేన వ్యవస్థాపకులు చేగొండి హరరామ జోగయ్య తెలిపారు. టిడిపి, జనసేన కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయదగ్గ పరిస్థితి దక్కితే అధికార పంపిణీ విషయంలో ఇంత వరకు చంద్రబాబు, పవన్ కల్యాణ్ మధ్య ఎటువంటి నిర్ణయాలు జరగలేదని తెలుస్తోందన్నారు.

CHANGE OF NAME
I, VADLAMUDI VASANTA LAKSHMI W/o. Vadlamudi Hari Babu, D.No. 1-106, Main Road, Nelapogula, Veeravasaram-534240, W.G.Dt. A.P. I have changed my name from **VADLAMUDI VASANTARAO** (Old name) to **VADLAMUDI VASANTA LAKSHMI** (New name) hence forth I am being called **VADLAMUDI VASANTA LAKSHMI** W/o. Vadlamudi Hari Babu, for all purposes.

దావా సమను
మహారాజశ్రీ పాలకొల్లు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S. No. 117/2021
Between:
దాట్ల సూర్యకాంతమ్మ -వాది
AND
1. ఆకుల శివన్నారాయణ
2. ఆకుల మహేశ్‌బాబు -ప్రతివాది
To:
ఆకుల శివన్నారాయణ, S/o. సుబ్బారావు, వయస్సు 60 సంవత్సరాలు, వ్యాపారం, C/o. సామా రామారావు, కోళ్ళపర్రు, ఆకివీడు మండలము, పశ్చిమగోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్.
పై నెంబరు దావాలో 1వ ప్రతివాదికి ఎన్నిసార్లు సమనులు పంపించినప్పటికి దావా సమనులు అమలు జరిగియుండలేదు. కావున పై నెంబరు వాయిదా రోజున అనగా **ది. 29-12-2023వ తేదీన ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, మీ ప్లీడరు గారి ద్వారా గాని పై కోర్టుకు హాజరు అయ్యి మీ వాదన దాఖలు చేసుకొనవలెను. లేనియెడల మీ పరోక్షములో దావా తీర్మానం చేయబడునని ఇందుమూలముగా తెలియచేయడమైనది.
(శ్రీ కోర్టు వారి ఆర్డరు ప్రకారం)
జి.వి.సుబ్బారావు, అడ్వకేట్
పాలకొల్లు, సెల్: 9849418841

IN THE COURT OF THE HON'BLE ADDL. SENIOR CIVIL JUDGE: ELURU
E.P.No. 322/2011
in O.S.No.348/2007
Between :
Golla Yalamanda Rao -DHR/plaintiff
And
Sri. Lanka Srinivasa Rao and another -JDRs/Defendants
పై నెంబరు గ్రంధములో డిక్రీ బాకీ వసూలు కొరకు జెడిఆర్/ప్రతివాదులు యొక్క సంపూర్ణ స్వాధీన హక్కుభుక్తములు గల ఈ క్రింది షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని ది.08-01-2024వ తేదీన ఉదయం 10-30 గం॥లకు పై కోర్టు వారి ఎదుట బహిరంగ వేలం వేయబడును. యావన్మంది వేలంపాటలో పాల్గొని పాడుకోవచ్చును. కోర్టు వారి షరతులు వర్తించును.
షెడ్యూలు ఆస్థి వివరము : పశ్చిమగోదావరి జిల్లా, ఏలూరు సబ్-రిజిస్ట్రారు యిలాకా, ఏలూరు నగరం, టి.యస్.నెం. 1572, పాత అసెస్‌మెంట్ నెం. 3294 దాఖలా చ.గ.130లు అందులో గల పెంకుటిల్లు నెం. 3బి-3-8కు హద్దులు ::
దక్షిణం - శ్రీ వేంకటేశ్వరస్వామి గుడి తాలూకు ఆస్థి
తూర్పు - డి.మధుసూధనరావు ఆస్థి
పడమర- మున్సిపల్ బజారు
ఉత్తరం - ఆర్.లక్ష్మణరావు ఆస్థి
ఈ హద్దుల మధ్య సుమారు 130 చ.గ.ల ఇంటి స్థలం, అందలి పెంకుటిల్లుతో సహా వేలం వేయుదురు.
డిహెచ్‌ఆర్ విలువ : రూ.2,00,000/-
అమీనా విలువ : రూ.7,50,000/-
ఇట్లు :
ఈడ్పుగంటి శ్రీనివాసబాబు,
అట్లూరి రవికుమార్,
అడ్వకేట్స్, ఏలూరు,
08812-239498
ఏలూరు,
తేది : 22-12-2023